## ఐదోరోజు ఆరు నామినేషన్లు



నామినేషన్ ఇస్తున్న యుగతులసీ పార్టీ అభ్యర్థి లత

మలక్‌పేట, నవంబర్ 8 : నల్లగొండ చౌరస్తాలోని సర్కిల్ – 6 డీసీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మలక్‌పేట నియోజకవర్గ నామినేషన్ కేంద్రం – 58 ఏసీ లో ఐదోరోజు బుధవారం ఆరు నామినేషన్లు దాఖలు అయ్యాయి. యుగ తులసీ పార్టీ అభ్యర్థిగా మలక్‌పేట బీ బ్లాక్ కు చెందిన ఇందూరి లత ఒక్క నామినేషన్ సెట్ నామినేషన్ దాఖలు చేయగా, కాంగ్రెస్ అభ్యర్థిగా వనస్థలిపురం అభ్యుదయనగర్‌కు చెందిన షేక్ అక్బర్ ఒక్క సెట్ నామినేషన్ దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా అక్బర్‌బాగ్ ఆనంద్‌నగర్‌కు చెందిన ఎం.కిరణ్, బొగ్గుల సునిత, మూసారాంబాగ్ సలీంనగర్‌కు చెందిన జె.శ్యాంసుందర్‌రావు ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ దాఖలు చేయగా, మరో ఇండిపెండెంట్ అభ్యర్థి పొల్కం శ్రీనివాస్ రెండో సెట్ నామినేషన్ దాఖలు చేశారని ఆర్‌ఓ వెంకట ఉపేందర్‌రెడ్డి తెలిపారు.



కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న షేక్ అక్బర్



నామినేషన్ దాఖలు చేస్తున్న
ఇండిపెండెంట్ అభ్యర్థి జె.శ్యాంసుందర్‌రావు

## యాకుత్‌పురలో తొమ్మిది మంది నామినేషన్లు




నామినేషన్ పత్రాలను అందజేస్తున్న
మజ్లిస్ ఈ – ఈక్విలాబ్ మిల్లాత్ పార్టీ తరుపున సోమయ్య

సైదాబాద్, నవంబర్ 8 : నామినేషన్ల నేపథ్యంలో బుధవారం యాకుత్‌పుర నియోజకవర్గానికి తొమ్మిది మంది 15 నామినేషన్లు వేశారు. చంపాపేటలోని యాకుత్‌పుర ఆర్వో కార్యాలయానికి బీజేపీ తరపున నక్కబోయిన వీరేందర్ బాబు పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చి తన నామినేషన్ వేశారు. వినయ్‌నగర్ కాలనీలో శ్రీవిజయ వినాయక ఆలయంలో పూజల అనంతరం భారీ ఊరేగింపు తమ కార్యకర్తలతో తరలివచ్చారు. కాంగ్రెస్ తరుపున కె. రవిరాజు, ఆల్ ఇండియా మజ్లిస్ ఈ– ఈక్విలాబ్ మిల్లాత్ తరుపున కె. సోమయ్య, ప్రజా ఏక్తా పార్టీ తరుపున విష్ణు రాచర్ల, విద్యార్థుల రాజకీయ పార్టీ తరుపున అనిల్‌కుమార్, స్వతంత్ర అభ్యర్థులు రేణు కేశ్వానీ, కె. సుదర్శన్, సూర్యప్రకాశ్, హబీబ్ ఉస్మాన్ బిన్ జలాని, అనుశెట్టి రజని నామినేషన్లు వేశారు. అభ్యర్థులు తమ నామినేషన్ల పత్రాలను యాకుత్‌పుర ఆర్వో ఈ. వెంకటా చారికి అందజేసి తమ బీ ఫాంలను సమర్పించి నామినేషన్ల వేశారు.

## బీఆర్ఎస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభం



ఐఎస్ సదన్ చౌరస్తాలోని స్వీకార్ హోటల్ వద్ద ఎన్నికల కార్యాలయాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాకుత్‌పుర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా స్థానికంగా పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి రోజు ఇక్కడి నుంచి ఇంటింటి ప్రచార కార్యక్రమాలను మొదలు పడుతామని, ఇక్కడికే పార్టీ శ్రేణులు వచ్చి అందులో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దర్శనం నర్సింగ్ రావు, శ్రీనివాస్, ప్రవీణ్ రాజ్, సాయిబాబా, వేణుగోపాల్, గిరిరాజ్, మెట్టు భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. **-సైదాబాద్, నవంబర్ 8**

## ప్రజల సహకారంతో విజయం సాధిస్తాం



సన్మానం అనంతరం మాట్లాడుతున్న నందకిశోర్ వ్యాస్ బిలాల్

అబిడ్స్, నవంబర్ 8 : ప్రజల సహకారంతో బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమని గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ బిలాల్ పేర్కొన్నారు. పార్టీ అభ్యర్థిగా ఆయన పేరును ఖరారు చేయడంతో వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ వహీద్ అహ్మద్, నాయకులు వ్యాస్‌ను బుధవారం సన్మానించి అభినందనలు తెలిపారు. నందకిశోర్ వ్యాస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకు వెళ్లి ప్రచారాన్ని చేపట్టి విజయం సాధిస్తామన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యత కల్పిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేసిందని వివరించారు. తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఏ మాత్రం అభివృద్ధి ఇక్కడ జరుగలేదని, తమ ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు పాటు పడ్తామన్నారు. అంతే కాకుండా ప్రజలకు పౌర సదుపాయాలను మెరుగు పర్చేందుకు కృషి చేస్తామన్నారు. వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ వహీద్ అహ్మద్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేసి ప్రజల సహకారంతో ఘన విజయం సాధిస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌నాయకులు ఫహీం పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో భారీగా దాఖలు కానున్న నామినేషన్లు

అబిడ్స్, నవంబర్ 8 : నామినేషన్ల దాఖలుకు రెండు రోజులు మిగిలి ఉండడంతో గోషామహల్, నాంపల్లి, కార్వాన్ నుంచి గురు, శుక్ర వారాల్లో భారీ ఎత్తున నామినేషన్లు దాఖలు కానున్నాయి. గోషామహల్ నుంచి ప్రధాన పార్టీలైన బీజేపీ అభ్యర్థి టి.రాజాసింగ్, కాంగ్రెస్ అభ్యర్థి మొగిలి సునీత ఇప్పటికే నామినేషన్ దాఖలు చేయగా బీఆర్ఎస్ అభ్యర్థిగా నందకిశోర్ వ్యాస్ బిలాల్ శుక్రవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా బయలు దేరి అబిడ్స్ మున్సిపల్ కాంప్లెక్స్‌లోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి విక్టర్‌కు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు వ్యాస్ తెలిపారు. గురువారం సాదా సీదాగా ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. కార్వాన్ కాంగ్రెస్ అభ్యర్థి బుధవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా కార్వాన్ బీఆర్ఎస్ అభ్యర్థి మిత్ర కృష్ణ గురువారం సాదా సీదాగా ఒక సెట్ పత్రాలను దాఖలు చేయనుండగా శుక్రవారం భారీ ర్యాలీతో మరో సెట్ దాఖలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. కార్వాన్ బీజేపీ అభ్యర్థి ఠాకూర్ అమర్‌సింగ్ నామినేషన్ పత్రాలను గురువారం తాళ్లగడ్డ హనుమాన్ ఆలయం నుంచి ఊరేగింపుగా వెళ్లి నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. దర్బార్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీగా బయలు దేరి కార్వాన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. నాంపల్లి నియోజకవర్గం నుంచి మజ్లిస్ అభ్యర్థిగా మహ్మద్ మాజిద్ హుస్సేన్ ఇప్పటికే నామినేషన్ పత్రాలను దాఖలు చేయగా కాంగ్రెస్ అభ్యర్థి మహ్మద్ ఫెరోజ్‌ఖాన్ నామినేషన్ పత్రాలను దాఖలు చేయాల్సి ఉన్నది.

నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా సీహెచ్. ఆనంద్‌కుమార్ గౌడ్ నాంపల్లి ఏడు గుళ్ల పోచమ్మ ఆలయం నుంచి ర్యాలీగా బయలు దేరి ఆసిఫ్‌నగర్ తహశీల్దార్ కార్యాలయంలో ని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి మూడు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నట్లు తెలిపారు. నాంపల్లి ఏడు గుళ్ల పోచమ్మ ఆలయం నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ ర్యాలీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ ఇంకా ఖరారు చేయక పోవడంతో పార్టీ అభ్యర్థిని ప్రకటించిన తర్వాత శుక్రవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేసే అవకాశాలు ఉన్నాయి.




అవగాహన కల్పిస్తూ ర్యాలీలో పాల్గొన్న
బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

బండ్లగూడ, నవంబర్ 8: ప్రజలు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని భవిష్యత్ అభివృద్ధికి బాటలు వేసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సిబ్బందితో కలిసి ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ సమాజ నిర్మాణం కోసం సరైన వ్యక్తిని ఎంచుకోవాల్సిన అవసరం ఓటర్లపై ఉందన్నారు. సమర్థవంతమైన నాయకుడు ఎన్నుకోవడం ద్వారా సమాజాభివృద్ధితో పాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తారన్నారు.

## ఓటర్లకు ఈవీఎంలపై అవగాహన



ఈవీఎంలపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

బండ్లగూడ, నవంబర్ 8: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో అధికారులు అన్ని రకాల ఏర్పాట్లను చేపడుతున్నారు. పోలింగ్ తేదీ ఈనెల 30న ఉండటంతో అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్‌రెడ్డినగర్‌లో ఈవీఎంలపై అధికారులు ఓటర్లకు అవగాహన కల్పించారు.

## వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

### 6మంది యువతులు, ఇద్దరు విటుల అరెస్టు

బండ్లగూడ, నవంబర్ 8: వ్యభిచార గృహంపై పోలీసులు దాడి చేసి ఆరుగురు యువతులతో పాటు ఇద్దరు విటులను అరెస్టు చేసిన ఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శివరాంపల్లి ప్రభాకర్‌జీ కాలనీలోని ఓ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా కొంతకాలంగా వ్యభిచారం నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు తమ సిబ్బందితో కలిసి వ్యభిచార కేంద్రంపై దాడి చేశారు. ఈ ఘటనలో 6మంది యువతులతో పాటు ఇద్దర విటులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 6 మొబైల్ ఫోన్లతో పాటు నగదు సీజ్ చేసినట్లు పోలీసులు తెలియజేశారు. ఈ మేరకు అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రాజేంద్రనగర్‌లో 8 నామినేషన్‌లు

బండ్లగూడ, నవంబర్ 8: రాజేంద్రనగర్ నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు గాను కాంగ్రెస్ పార్టీ నుంచి కస్తూరి నరేందర్, కర్రె శ్రీనివాస్ స్వతంత్ర అభ్యర్థి, తోట్ల రాఘవేందర్ ధర్మ సమాజ్ పార్టీ, పాలమాకుల మధు ఇండియా ప్రజా బంధు పార్టీ, అన్నయ్యగారి ఆనంద్‌రెడ్డి, యుగ తులసి పార్టీ, రాచమల్ల జయసింహ బహుజన సమాజ్ పార్టీ, అశ్విని రెడ్డి అలియాన్స్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ పార్టీలు నామినేషన్లను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి మల్లయ్య తెలిపారు.

## మహేశ్వరంలో 6 నామినేషన్లు దాఖలు..

మహేశ్వరం, నవంబర్ 8: అసెంబ్లీ ఎన్నికలలో బాగంగా బుధవారం మహేశ్వరంలో ఆరు నామినేషన్లు దాఖలైనాయని రిటర్నింగ్ అధికారి సూరజ్‌కుమార్ తెలిపారు. కాంగ్రెస్ నుండి కిచ్చన గారి లక్ష్మారెడ్డి 2 నామినేషన్లు, భారత రాష్ట్ర సమితి నుండి అభ్యర్థి తరుపున ఎన్‌చార్జి ఎంపీపీ సునితా ఆంధ్యానాయక్ 1, స్వతంత్ర అభ్యర్థిగా కె. శ్రీకాంత్ 1, తెలంగాణ రిపబ్లికన్ పార్టీ నుండి డి. నర్సింహ్మారెడ్డి1, జై మహభారత్ పార్టీ నుండి హుమా అబ్బాసీ1 నామినేషన్లను దాఖలు చేసినట్లు అధికార్లు వెల్లడించారు.